ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

- నివాళులర్పించిన నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల, పార్టీల నాయకులు జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ఎదుట గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

• ఐలమ్మకు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి నివాళులర్పించారు. ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని పేర్కొన్నారు. నాయకులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, అశోక్, అడెల్లు, ప్రభాకర్, వెంకటేష్, బిక్కి గంగన్న, తదితరులు ఉన్నారు.

• మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న..చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆశయసాధనకు కృషిచేయాలన్నారు.

• బీజేపీ నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం మాట్లాడుతూ నిజాం , రజకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం చేశారన్నారు. నాయకులు పాయల్ శరత్, లాలామున్నా, ఆదినాథ్, ఎన్నాల నగేష్, ఆకుల ప్రవీణ్ పాల్గొన్నారు.

• నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీరనారి చాకలి ఐలమ్మనని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్ అన్నారు. ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు తొడసం భీంరావ్, మంజుల, స్వామి, భగత్, సురేందర్, లింగాల చిన్నన్న, అగ్గిమల్ల స్వామి, సురేష్, ఆశన్న పాల్గొన్నారు.

నేరడిగొండ: తేజాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం మండల అధ్యక్షుడు శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సిర్ర దశరథ్, రమణ, సతీశ్, గంగయ్య, రమేశ్, శ్రీనివాస్, రాజు, భూమన్న పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు చిలుకూరి భోజన్న, ఉపాధ్యక్షుడు రమేష్, కోశాధికారి లోగ్రం నరేశ్, సంఘం పెద్దలు కందుల గంగారాం, మంచికుంట లచ్చన్న, సంతోష్, నరేశ్, శ్రావణ్, సతీశ్, మహేందర్, చిన్నయ్య, నారాయణ, రమేశ్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



నివాళులర్పిస్తున్న మాజీమంత్రి జోగురామన్న



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఐలమ్మ చిత్రం గీసి.. నివాళులర్పించి..

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన చిత్రకళాకారుడు గట్టు రాజు ఐలమ్మ చిత్రాన్ని గీసి నివాళి అర్పించాడు. ప్రముఖుల వర్ధంతి, జయంతిల సందర్భంగా కళాకారుడు గట్టు రాజు తన కళానైపుణ్యంతో వారి చిత్రాలను గీస్తూ ని వాళి అర్పిస్తాడు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రాన్ని గీసి తెలంగాణ కోసం ఆమె చేసిన పో రాటాలు, త్యాగాలను స్మరించుకున్నాడు.



ఐలమ్మ చిత్రాన్ని చూపిస్తున్న కళాకారుడు గట్టు రాజు →

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు

ఉట్నూర్‌రూరల్: చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చా కలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో ఉట్నూర్‌లో చాకలి ఐల మ్మ విగ్రహ ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్

ఇచ్చోడ: ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలని రజక సంఘం అధ్యక్షుడు అరుగుల గణేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు నాగరాజ్, దేవురాజు, గంగాధర్, దేవన్న, భూమన్న, శేఖర్ అనిల్, సురేశ్, రాజు, ప్రవీణ్, సాయిప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



బోథ్: నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు



ఇచ్చోడ: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తూ..

క్లుప్తంగా

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన గజేందర్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న గజేందర్

నేరడిగొండ: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ, బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ నాయకులుఉన్నారు.

ఆత్మహత్యలే సమస్యకు పరిష్కారం కాదు



అవగాహన కల్పిస్తున్న సంగెపు బొర్రన్న

ఇంద్రవెల్లి: ఆత్మహత్యలే సమస్యకు పరిష్కారం కాదని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని గౌరపూర్‌లో ఆత్మహత్యల నివారణపై రైతులు, యువకులకు మంగళవారం అవగాహన కల్పించారు. నిరుద్యోగులు, యువత, విద్యార్థులు చిన్న చిన్న కారణాలతో క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ఆ సమయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు. గౌరపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జాదవ్ అశోక్, గ్రామస్తులు సాక్రే సుందర్, చిమ్నాజీ, అంకుష్, మల్కు, సుమిత్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నర్సయ్యను సత్కరిస్తున్న ప్రతినిధులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం కంటె నర్సయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన విషయం తెలిసిందే. ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం ఆయన్ను సన్మానించారు. ఎంఈవో సోమయ్య, ఏకలవ్య ఫౌండేషన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రశాంత్, హరీశ్ తదితరులు ఉన్నారు.

పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

నేరడిగొండ: పాడి రైతులు పశువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారులు రాథోడ్ జీవన్, సుశీల్‌కుమార్ అన్నారు. మండలంలోని దర్బ, దర్బతాండ, బంధం, మాదాపూర్ గ్రామాల్లో మేకలు, గొర్రెలకు మంగళవారం పారుడు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశు వైద్యసిబ్బంది నరేందర్, శివప్రసాద్, వెంకన్న, రాజన్న, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు పీపీఆర్ టీకాలు వేయించాలి

బేల: పశు పోషణదారులు మేకలు, గొర్రెలకు పీపీఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సాంగిడి పశు వైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ స్వామి పేర్కొన్నారు. కాంఘర్‌పూర్‌లో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు. సిబ్బంది నాగోసేన్, రైతులు చర్డే నానాజీ, భీంరావు, అక్షయ్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

జైనథ్: మండలంలోని బహదూర్‌పూర్ గ్రామంలో గణపతి మండపం పక్కన పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ముందస్తు సమాచారంతో గ్రామంలో దాడి చేయగా పేకాట ఆడుతున్న వారిని అదుపులో తీసుకుని, వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ.10,080 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ సాయినాథ్, ఎస్సై పురుషోత్తం పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఇంద్రవెల్లి: పోషకాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్‌వాడీ–2 కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణ మహా కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో మాస ఉమాదేవి, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్బీఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

ఉట్నూర్‌రూరల్: ఆర్బీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రతాప్‌సింగ్ తెలిపారు. మంగళవారం కేబీ ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్బీఐ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా క్విజ్‌పోటీలకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈనెల 17 వరకు www.r bi90q uiz.c-omలో వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధ్యాపకులు నర్సింగ్‌రావు, రాణి, అనిత, ముజీబ్, రవీందర్ పాల్గొన్నారు.

సన్మానం

తాంసి: నిపాని గ్రామ రైతువేదికలో మంగళవారం వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన, నూతనంగా విధుల్లో చేరిన కార్యదర్శులను భీంపూర్ ఎంపీడీవో గోపాలకృష్ణ రెడ్డి మంగళవారం సన్మానించారు. ఈసీ నరేందర్, కార్యదర్శులు సాయికుమార్, నర్సయ్య, నరేశ్, రవికాంత్, సాయినంద, సునీత పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం ఎన్నిక

బోథ్: పొచ్చెర గ్రామంలో మాల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా బెంబరి రమణ, ఉపాధ్యక్షుడిగా కోల రమణ, ప్రధాన కార్యదర్శిగా కోల ప్రశాంత్, కార్యదర్శిగా బూర్గుల ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా బూర్గుల ప్రకాశ్, సభ్యులుగా సురేశ్ స్వామి, సందీప్, రాజేందర్, రాము, నడిపెన్న ఎన్నికయ్యారు. మండల అధ్యక్షులు ఎలుక రాజు, మండల నాయకులు ఊషన్న, సురేందర్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది.

వృద్ధులకు పండ్లు పంపిణీ

తలమడుగు: మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మాజీ జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. అనతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్యాణం రాజేశ్వర్, మాజీ ఎంపీటీలు రమేశ్‌రెడ్డి, వెంకన్న యాదవ్, ప్రవీణ్, గంగారాం, విట్టల్, పోచన్న, రఫీక్, దేశ్‌ముఖ్, పోశెట్టి, నారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

సొంజిగూడలో వైద్యశిబిరం

ఆదిలాబాద్‌టౌన్: నార్నూర్ మండలంలోని గుంజాల సొంజిగూడలో మంగళవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరా లు నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని పారబోశారు. హెచ్‌ఈఓ రాథోడ్ తులసిదాస్, ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు, హెల్త్ అసిస్టెంట్ గోకుల్ రాథోడ్, ఏఎన్‌ఎం మాంకుబాయి, ఈశ్వరి ఉన్నారు.

పరామర్శ

ఇచ్చోడ: సిరిచెల్మ గ్రామంలో పాముల ఈశ్వర్, భీంరావు పటేల్ మృతిచెందగా, వారి కుటుంబాలను, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గోవర్ధన్‌ను మంగళవారం ఎంపీ గోడం నగేశ్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గంగాధర్, చంద్రకాంత్, మహేశ్ ఉన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

ఆదిలాబాద్‌టౌన్: బ్యాంక్ ఖాతాదారులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎస్బీఐ మేనేజర్ మాలోత్ ర వీందర్ నాయక్ అన్నారు. నార్నూర్ మండల కేంద్రంలోని మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది బ్యాంకు పేరుతో అమాయక ఆదివాసీ గిరిజనులను రుణమాఫీ చేయిస్తాం, పంట రుణాలు రెన్యువల్ చే యిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వాళ్లను నమ్మవద్దన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఇచ్చోడ: మండలంలోని టీచర్స్‌కాలనీలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతాంగే బ్రహ్మానందం భూమి పూజ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లురి చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ కదం బాబారావు, మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ జాదవ్ రాము, గోతి సునీల్ పాల్గొన్నారు.

ముగిసిన సుతార్ శిక్షణ

ఉట్నూర్‌రూరల్: ప్రధానమంత్రి విశ్వకర్మ సుతార్ శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసిందని ఉట్నూర్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మొత్తం 23 మంది లబ్ధిదారులు ఐదు రోజుల శిక్షణ తీసుకున్నారని తెలిపారు.

మహిళలకు చీరల పంపిణీ

నేరడిగొండ: గణేశ్ నిమజ్జనం సందర్భంగా మండలంలోని కొర్టికల్‌లో మాజీ ఎంపీపీ బర్దవల్ సునీత మంగళవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తన సొంత ఖర్చులతో 42 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీపీ తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సైన్సెస్)లో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ

ఎదులాపురం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సైన్సెస్)లో అప్‌గ్రేడ్ సహకారంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జె.సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న ఉదయం 10.30 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సెల్ 8106764653 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

గణేశ్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి

బోథ్: మండల ప్రజలు గణేశ్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ రమేశ్, ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని కుల, మత, గ్రామపెద్దలతో మంగళవారం శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిమజ్జనం చేస్తున్న సందర్భంలో శాంతియుత వాతావరణంలో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

గణనాథునికి పూజలు

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలో గణనాథునికి బోథ్ సీఐ రమేశ్, ఎ స్సై ప్రవీణ్ కుమార్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమేశ్వర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని క్లీనికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ గెజిటెడ్ నం.1 పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల మానసిక స్థితిని పరిశీలిస్తుంటే ఆత్మహత్యలను తగ్గించవచ్చన్నారు. మానసికంగా ఇబ్బందులు పడుతున్న పిల్లల్ని రిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. రిమ్స్‌లో మానసిక వైద్యులు ఉన్నారని తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం నీలాదేవి, సోషల్ వర్కర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని ఉరితీయాలి

ఎదులాపురం/బోథ్: జైనూర్‌లో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి వెంటనే ఉరితీయాలని వీటీడీఏ చైర్మన్ ఆత్రం పరశురాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అంతవరకు తాము పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆదివాసీ నాయకులు రాజు పటేల్, పరమేశ్వర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. బోథ్, సొనాలలో ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ నిందితుడిని ఉరి శిక్ష వేసేంతవరకు తమ పోరాటాన్ని ఆపబోమని తెలిపారు. పట్నాపూర్ రాయిసెంటర్ సార్‌మెడి భీంరావ్, కనక అమృత్, సురేశ్, లక్ష్మణ్, భీంరావ్, మేస్రం భూమన్న, మాజీ సర్పంచ్ మారుతి, ఆదివాసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ సీఈవోను కలిసిన బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ: సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌ను హైదరాబాద్‌లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోథ్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు శాలువతో సత్కరించారు. మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీరాం నాయక్ తదితరులు ఉన్నారు.



దివ్య దేవరాజన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ఎస్సీ, స్టడీ సర్కిల్ నిర్మాణ స్థల పరిశీలన



పరిశీలిస్తున్న భగత్ సునీత కుమారి

ఆదిలాబాద్‌రూరల్: బట్టిసావర్గాం శివారులోని సర్వే 72/37లో ఎస్సీ, స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భగత్ సునీతకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం కేటాయించిన రెండెకరాల భూమిని పరిశీలించినట్లు తెలిపారు. కార్యాలయ ఏవో పూర్ణచందర్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్, నారాయణరెడ్డి, కిరణ్, నసీర్ ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



గ్రామంలో పర్యటిస్తున్న ఆత్రం సుగుణ

ఉట్నూర్‌రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ జిల్లా నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. మండలంలోని సాలెవాడ(కే), కోపర్గడ్ గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతుల వివరాలను తెలుసుకున్నారు. మంత్రి సీతక్కతో మాట్లాడి న్యాయం చేస్తానని తెలిపారు. ఎస్టీ సెల్ కన్వీనర్ సునీల్‌జాదవ్, నాయకులు సంతోశ్, రవీందర్, దశరత్, నాన్‌సింగ్ ఉన్నారు.

రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్‌ను నియమించాలి

ఎదులాపురం: బాసర ట్రిపుల్ ఐటీలో రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్‌ను నియమించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎర్రాజి హరీశ్, జిల్లా నాయకులు కనక ప్రథమేశ్, మారుతి పాల్గొన్నారు.

జెడ్పీ ఆవరణలో పిచ్చిమొక్కల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జెడ్పీ కార్యాలయంలోని ఉద్యానవనం అధికారుల నిర్లక్ష్యంతో పిచ్చిమొక్కలతో దర్శనమిస్తోంది. ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలతో చిట్టడవిని తలపించింది. ఈ తీరును వివరిస్తూ 'పిచ్చి మొక్కలతో జెడ్పీ ఉద్యానవనం' శీర్షికన గత నెల 11న సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జెడ్పీ అధికారులు జేసీబీతో పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. నేలను చదును చేసి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.



పిచ్చిమొక్కలను తొలగించి చదును చేసిన దృశ్యం

మొక్కల పెంపకంపై శ్రద్ధపెట్టాలి

తాంసి: గ్రామాల్లో పల్లె ప్రకృతివనాల్లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డీఆర్‌డీవో పీడీ సాయన్న అన్నారు. భీంపూర్ మండలం వడ్గాం, మార్కగూడ గ్రామాల్లో ఎంపీడీవో గోపాలకృష్ణరెడ్డితో కలిసి మంగళవారం పల్లె ప్రకృతివనాలను పరిశీలించారు. మొక్కల పెంపకం కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించి నాటుతున్న మొక్కల వివరాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఏపీవో సంగీత, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



వడ్గాంలో ప్రకృతివనాన్ని పరిశీలిస్తున్న సాయన్న

పరిసరాల శుభ్రతతోనే వ్యాధులకు దూరం

నేరడిగొండ: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ రాథోడ్ నరేందర్ అన్నారు. మండలంలోని తర్నం(కె), తర్నం(బి) గ్రామాల్లో మంగళవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామాలను సందర్శించారు. గ్రామాల్లోని మురుగుకాల్వల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు వేడి భోజనం, శుద్ధజలాన్ని తీసుకోవాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ వాణి రాథోడ్, సూపర్‌వైజర్ నరేందర్, ఏఎన్‌ఎంలు గంగామణి, శ్యామల, ఆశ కార్యకర్త ఆనంద ఉన్నారు.



మురుగుకాల్వలను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్